కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : మంగళవారం, 28 మే 2024
సంపుటి: 14, సంచిక: 53, పేజీలు 6, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## బెయిల్ పొడిగించండి : కేజ్రీవాల్



**న్యూఢిల్లీ మే 27(నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికలనేపథ్యంలో ఢిల్లీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టు ను ఆశ్రయించారు. కేజ్రీవాల్ తన మధ్యంతర బెయిల్‌ను ఏడు రోజులు పొడిగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే అరవింద్ కేజ్రీవాల్ అనారోగ్యంతో బాధపడుతున్నారని అందుకే పొడిగించాలని చెప్పారు. తనను అరెస్ట్ చేసిన తర్వాత బరువు ఏడు కిలోలు తగ్గానని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం *మిగతా2లో..*

## మనవరాలిపై అత్యాచారం

### 20 ఏళ్ల జైలు శిక్ష ఐదు లక్షల పరిహారం

### విశాఖ ఫోక్సో కోర్టు సంచలన తీర్పు



**విశాఖపట్నం మే 27 (నిఘాన్యూస్):** సొంత మనవరాలిపై పలుమార్లు అత్యాచారం చేసిన కామ పిచాచికి 20 ఏళ్ల జైలు శిక్ష విధించారు. ఎవరూ లేని సమయంలో *మిగతా2లో..*

## మోడీ నేతృత్వంలో... కార్పొరేట్ల దోపిడీని...

# దేవుడే చేయించాడా..!

### దేవుడే నన్ను పంపించాడంటూ మోడీ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ కౌంటర్

### జూన్4 తరువాత అవినీతి గురించి ఈడీ మోడీని అడిగితే, నాకేమీ తెలియదు నన్ను పంపింది దేవుడే అని చెబుతారా అని ప్రశ్నించిన రాహుల్



### మోడీ ప్రసంగాలను దేశ ప్రజలు పట్టించు కోవడం లేదు

### రాహుల్ గాంధీ సభలో కూలిన స్టేజీ

### తప్పిన ప్రమాదం ఊపిరి పీల్చుకున్న నేతలు

### కూటమి రాగానే అగ్నిపథ్ స్కీమ్ రద్దు

### దేశంలోని నేతలంతా చివరి దశ ఎన్నికల ప్రచారంలో బిజీ

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**పాట్నా మే 27(నిఘా న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పాట్నాలోని భక్తియార్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ఇండియా కూటమి ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. జూన్ 4న ఇండియా కూటమి సంకీర్ణ ప్రభుత్వం రాబోతోందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అగ్నివీర్ పథకాన్ని అంతం చేస్తామని పేర్కొన్నారు. నన్ను దేవుడే పంపించాడంటూ ఇటీవల మోడీ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. జూన్ 4 తర్వాత అవినీతి గురించి ఈడీ మోడీని అడిగితే, నాకేమీ తెలియదు నన్ను పంపింది దేవుడే అని చెబుతారా అని ప్రశ్నించారు. దేశంలోని యువతకు ఉపాధి కల్పించడంలో మోడీ విఫలమయ్యారని ఆరోపించారు. మోడీ జీ సుదీర్ఘ ప్రసంగాలు చేయడం మానేయండి. దేశాన్ని విభజించడానికి ప్రయత్నించవద్దని రాహుల్ గాంధీ తెలిపారు. దేశంలోని యువతకు ఎంత ఉపాధి కల్పించారో, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముందుగా బీహార్ యువతకు చెప్పాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 2 కోట్ల ఉద్యోగాల గురించి మాట్లాడిన మీరు ఒక్క యువకుడికి కూడా ఉద్యోగం ఇవ్వలేదని చెప్పారు. మరోవైపు కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల ఖాతాల్లో ప్రతి నెలా రూ.8,500 జమ చేస్తామని, మహిళలకు ఆర్థిక సాయం అందించడం వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితిలో మార్పులు వస్తాయని రాహుల్ గాంధీ తెలిపారు. మరోవైపు, ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ కూడా బీజేపీపై విరుచుకు పడ్డారు. కుటుంబ*మిగతా2లో..*

## ధూమ్‌ధామ్‌గా... తెలంగాణ ఉత్సవాలు

### ట్యాంక్ బండ్‌పై వినూత్నరీతిలో కార్నివాల్

### ఫుడ్‌కోర్టులు, లేజర్ షోలు హస్తకళ ప్రదర్శనలు

### అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్ మే(నిఘా న్యూస్):** తెలంగాణ దశాబ్ది అవతరణోత్సవాలను ధూమ్ ధామ్‌గా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేయ బోతున్నారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. జూన్ 2న ఉదయం గన్‌పార్క్ లోని అమరవీరుల *మిగతా2లో..*

## తెలంగాణ... అధికారిక చిహ్నాం మారనుంది

### చిత్రకారుడు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చలు



**హైదరాబాద్ మే 27(నిఘా న్యూస్):** రాష్ట్ర అధికారిక చిహ్నాంపై చిత్రకారుడు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా పలు నమూనాలను సీఎం రేవంత్ పరిశీలించారు. తుది నమూనాపై సీఎం పలు సూచనలు చేశారు. అధికారంలోకి రాగానే తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను కూడా మార్చాలని సిఎం రేవంత్ నిర్ణయించారు. అలాగే రాష్ట్రగీతంగా అందెశ్రీ *మిగతా2లో..*

## ఓట్ల లెక్కింపునకు ముందస్తు ఏర్పాట్లు

### వీడియో కాన్ఫరెన్స్‌లో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్



**అమరావతి మే 27(నిఘా న్యూస్)** ఇప్పటివరకు ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో వచ్చే నెల 4 వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపునకు ముందస్తు ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. కౌంటింగ్ విజయవంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ముందస్తు ఏర్పాట్లను న్యూ ఢిల్లీ నిర్వచన్ సదన్ నుంచి వీడియో *మిగతా2లో..*



## ప్రశాంతంగా ఉప ఎన్నిక పోలింగ్

### మొత్తం 600 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన పోలింగ్

### ఓటేసిన మంత్రులు, నేతలు

**వరంగల్ మే 27(నిఘా న్యూస్):** తెలంగాణలో వరంగల్ - నల్గొండ- ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల పోలింగ్ ముగిసింది. మొత్తం 600 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ జరిగింది. బరిలో 52 మంది అభ్యర్థులు ఉండగా మూడు పార్టీల మధ్య ప్రధాన పోటీ జరిగింది. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. మధ్యాహ్నం 2 గంటల వరకూ 49.53 శాతం పోలింగ్ నమోదైంది. మూడు ఉమ్మడి జిల్లాల్లో 34 అసెంబ్లీ స్థానాల పరిధిలో పోలింగ్ జరిగింది. జూన్ 5వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ జరగనుంది. 4 గంటల లోపు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వారికి మాత్రమే ఓటు వేసే అవకాశం ఉంది. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను నల్లగొండ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 12 గంటల *మిగతా2లో..*

## తెలంగాణలోని... పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్

### ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



**హైదరాబాద్ మే 27 (నిఘా న్యూస్):** తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని పలు జిల్లాలకుఎల్లో అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ ఈరోజు సాయంత్రం హైదరాబాద్ తో పాటు పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావారణ శాఖ వెల్లడించింది. రెమాల్ తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో బలమైన ఈదురు గాలులు వీస్తున్నాయి. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం. వాయుగుండంగా మారి తీవ్ర తుఫాన్ గా మారింది. నిన్న సాగర్ ఐలాండ్ వద్ద తుఫాన్ తీరం *మిగతా2లో..*

## మే 31న పోలీసుల ఎదుట హాజరవుతా

### లైంగిక వేధింపుల ఆరోపణలు

### కర్ణాటక జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ



**న్యూఢిల్లీ మే 27(నిఘా న్యూస్):** తన సెక్స్ టేపులు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు తనపై లైంగిక వేధింపుల కేసుల నేపథ్యంలో కర్ణాటక జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసిందే.. దాదాపు అతను దేశం విడిచి వెళ్లి నెల దాటిపోయింది. అయితే, తాజాగా కీలక కథనం బయటికొచ్చింది. మే 31న ప్రత్యేక దర్యాప్తు *మిగతా2లో..*

## కాంగ్రెస్ 40 సీట్లు దాటదు..

### సమాజ్‌వాదీ పార్టీకి నాలుగు కూడా రావు

### కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలపై అమిత్ షా విమర్శలు



**బల్లియా,మే27(నిఘా న్యూస్):** ఉత్తర ప్రదేశ్‌లోని బల్లియాలో జరిగిన సమావేశంలో కేంద్ర టం, సహకార మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదు దశల్లో మోడీ 310 సంఖ్యను అధిగమించారని.. ఆరో దశలో 400 దాటిందని తెలిపారు. మరోవైపు.. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇండియా కూటమి దుమ్ము తుడిచిపెట్టుకు పోయిందని దుయ్యబట్టారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ 40 సీట్లు కూడా దాటదు, సమాజ్‌వాదీ పార్టీకి నాలుగు సీట్లు కూడా రావని *మిగతా2లో..*



## కెనరా బ్యాంక్‌లో... రెండు కిలోల బంగారం మాయం

### వార్షిక ఆడిట్‌లో బయటపడిన బాగోతం

### పరారీలో బ్యాంక్ అప్రైజర్

### పోలీసులకు ఫిర్యాదు చేసిన ఉన్నతాధికారులు

**మంగపేట మే27 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేట గ్రామం కెనరా బ్యాంకులో వ్యాపారులు, రైతు *మిగతా2లో..*

## తీరం దాటిన రెమాల్ తుపాను

### బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లో బీభత్సం

### ఈదురు గాలుల ధాటికి వణికిన బెంగాల్, బంగ్లా తీరాలు



**కోల్‌కతా మే 27 (నిఘా న్యూస్):** రెమాల్ తుపాను తీరం దాటింది. ఆదివారం అర్ధరాత్రి తర్వాత బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లో తీరం దాటినట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. తీరందాటే సమయంలో తుపాను ఈదురు గాలులతో బీభత్సం సృష్టించింది. 135 కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదురు గాలుల ధాటికి బెంగాల్, బంగ్లా తీరాలు వణికి పోయాయి. అనేక ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు విరిగి పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భారీ వర్షాలు కురుస్తుండటంతో చాలా ప్రాంతాలు నీటమునిగాయి. తుపాను *మిగతా2లో..*

## బెయిల్ పొడిగించండి: కేజ్రీవాల్

(మొదటి పేజీ తరువాయి)

తనకు తీవ్రమైన వ్యాధి లక్షణాలు ఉన్నాయన్నారు. అందుకే తాను పీఈటీ-సీటీ స్కాన్ సహా పలు పరీక్షలు చేయించుకోవాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో టెస్టులు చేయించుకోవడానికి మరో ఏడు రోజులు గడువు కావాలని సుప్రీంకోర్టును కోరారు. అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్నారు. సుప్రీంకోర్టు జూన్ ఒకటి వరకు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 2న కేజీవ్రాల్ లొంగిపోవాల్సి ఉంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మాత్రమే అరవింద్ కేజీవ్రాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరవింద్ కేజీవ్రాల్‌ను మార్చి 21న ఈడీ అరెస్టు చేసింది. అప్పటి నుంచి ఆయన జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. రీదాపు 51 రోజుల తర్వాత అరవింద్ కేజీవ్రాల్ జైలు నుంచి బయటకు వచ్చారు. సుప్రీంకోర్టు అయనకు 21 రోజులు మాత్రమే రిలీఫ్ ఇచ్చింది. సుప్రీంకోర్టులో జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ ప్రభుత్వం 2021-22కి సంబంధించిన లిక్కర్ పాలసీని రూపొందించి అమలు చేయడంలో అవినీతి, మనీలాండరింగ్ జరిగిందని ఈ కేసులో ఆరోపణలున్నాయి.

## ఓట్ల లెక్కింపునకు ముందస్తు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ సమీక్షించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఖచ్చితమైన ఫలితాలను త్వరితగతిన ప్రకటించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌తో పాటు ఎలక్షన్ కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, డాక్టర్ సుఖ్బీర్ సింగ్ సందు హాజరయ్యారు. ఐదు దశల్లో ఇప్పటి వరకూ ఎన్నికలు జరిగిన ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిస్సా, సిక్కిం అసెంబ్లీలతోపాటు 543 పార్లమెంటరీ నియోజక వర్గాలకు చెందిన ఆర్వోలు / డి ఈఓలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, అదనపు సీఈఓలు పి కోటేశ్వరరావు, ఎమ్ఎన్ హరేంద్ర ప్రసాద్ హాజరయ్యారు.

## కాంగ్రెస్ 40 సీట్లు దాటదు..

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. అనంతరం.. సేలంపూర్ లోక్‌సభ నియోజకవర్గంలోని బెల్తార రోడ్ హల్దీరాంపూర్‌లో బీజేపీ అభ్యర్థి రవీంద్ర కుష్వాహకు మద్దతుగా జరిగిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ ఎన్నికలు రామభక్తులపై కాల్పులు జరిపిన వారికి, రామమందిరం కట్టిన వారికి మధ్య జరిగే ఎన్నికలని అన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో అవినీతిలో కూరుకుపోయిన ఎస్పీ, యూపీఏ ప్రభుత్వాలు రూ.12 లక్షల కోట్ల కుంభకోణాలకు పాల్పడ్డాయని తెలిపారు. మరోవైపు 25 ఏళ్ల రాజ్యాంగ పదవిలో ఉన్నప్పటికీ 25 పైసల అవినీతి ఆరోపణలు లేని ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రశంసించారు. ఎస్పీ హయాంలో ఆరు వేల కోట్ల పీఎఫ్ కుంభకోణం, రూ.1500 కోట్ల గోమతి రివర్ ఫ్రంట్ కుంభకోణం, ల్యాప్ టాప్ స్కాం, నోయిడా భూకేటాయింపుల కుంభకోణం, పోలీస్ రిక్రూట్ మెంట్ స్కాం, జల్ నిగమ్ కుంభకోణం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం నుంచి ఆకాశం వరకు మోసాలు మాత్రమే చేసిందని అమిత్ షా విమర్శించారు. ప్రతిపక్షాలు ఈ దురహంకార కూటమిని ఏర్పాటు చేసుకుని ముందుకు వెళ్తున్నాయని.. కానీ ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష కూటమికి మెజారిటీ వస్తే తమ ప్రధాని ఎవరు అని ఈ దేశ ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారని విమర్శించారు. భారత కూటమి గెలిస్తే తమకు ప్రధాని అభ్యర్థి లేరని, తానంటే తానని ప్రధాని అవుతారని చెప్పుకుంటున్నారని అమిత్ షా తెలిపారు. దేశంలోని 60 కోట్ల మంది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే పని ప్రధాని నరేంద్ర మోడీ మాత్రమే చేయగలరు. ప్రతిపక్ష పార్టీల నాయకులు తమ కుటుంబాల కోసమే రాజకీయాలు చేస్తున్నాయని అయితే మోడీ 130 కోట్ల భారత దేశప్రజల కోసం అటరాత్రులు కష్టపడుతున్నారని తెలిపారు. మరోవైపు.. ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల వల్ల పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో అణుబాంబు ఉందని కాంగ్రెస్ నేతలు మాట్లాడే స్థాయికి చేరుకున్నారని, అయితే పాకిస్థాన్ అణుబాంబుకు బీజేపీ భయపడదని అమిత్ షా అన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఎప్పటికీ భారతదేశంలో భాగమేనని, అణుబాంబులతో సమస్యలు పరిష్కారం కావని, నాయకుడి దఢ సంకల్పంతో సమస్య పరిష్కార మవుతుందని ప్రతిపక్షాలు అర్థం చేసుకోవాలన్నారు.

## కెనరా బ్యాంక్‌లో...
## రెండు కిలోల బంగారం మాయం



(మొదటి పేజీ తరువాయి)

ఖాతాదారులకు చెందిన బంగారు ఆభరణాలు చోరీకి పాల్పడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజుపేట పరిధిలోగల బ్యాంకు ఖాతాదారులు అవసర నిమిత్తం బంగారు ఆభరణాలు తాకట్టుపెట్టి రుణాలు పొందారు. సుమారు రూ.1.44 కోట్ల విలువచేసే రెండు కేజీల బంగారాన్ని బ్యాంకు అప్రైజర్ తన చాకచక్యంతో కాజేసినట్లు వారం రోజులుగా జరుగుతున్న వార్షిక ఆడిటర్ల ద్వారా బయటపడింది. కాగా గత ఏడాది నుంచి రైతులు పెట్టిన బంగారం కనబడక పోవడంతో పూర్తి వివరాలు ఆరా తీయగా సదరు అప్రైజర్ కాజేసి పరారీలో ఉన్నట్టుగా అధికారులు తెలిపారు. ఈ విషయంపై బ్యాంకు మేనేజర్ రెండు రోజుల క్రితం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కాగా విషయం తెలుసుకున్న గ్రామస్తులు, ఖాతాదారులు సోమవారం కెనరా బ్యాంకును ముట్టడించడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. దీనితో బ్యాంకు ఉన్నతాధికారులు డిజిఎం శ్రీనివాస్, ఏజిఎం. మాధవి హెడ్ ఆఫీస్ నుంచి వచ్చి ఖాతాదారులు, గ్రామస్తులు ఎలాంటి ఆందోళన చెంద వద్దని, తాకట్టు పెట్టిన బంగారాన్ని ప్రస్తుతం మార్కెట్లో ఉన్న రేటు ప్రకారం డబ్బు కట్టించి ఇవ్వడం జరుగుతుందని మంగపేట ఎస్సై రవికుమార్ సమక్షంలో చెప్పడం జరిగింది. దీనితో ఖాతాదారులు ఆందోళన విరమించారు. బ్యాంకు ఉన్నతాధికారుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మే 31న పోలీసుల ఎదుట హాజరవుతా

(మొదటి పేజీ తరువాయి)

బృందం (సిట్) ముందు హాజరుకానున్నట్లు ప్రజ్వల్ రేవణ్ణ తెలిపారు. 'నన్ను తప్పుపట్టవద్దు, 31వ తేదీ ఉదయం 10 గంటలకు సిట్ ఎదుట హాజరవుతాను, సహకరిస్తాను. న్యాయవ్యవస్థను నమ్ముతాను, ఇవి నాపై తప్పుడు కేసులు. చట్టాన్ని నమ్ముతున్నాను' అని ఓ మీడియాతో చెప్పినట్లు సమాచారం. జేడీఎస్ అధినేత, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ మనవడు అయిన 33 ఏళ్ల ప్రజ్వల్ రేవణ్ణ. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన పలు సందర్భాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పలువురి మహిళలను లైంగికంగా వేధించిన పలు వీడియోలు బయటకు రావడంతో ఏప్రిల్ 26న అతను దేశం విడిచి వెళ్లిపోయాడు. కాగా ఈ ఆరోపణలను రేవణ్ణ 'రాజకీయ కుట్ర' అని పేర్కొన్నాడు. తాను డిప్రెషన్?లో ఉన్నానని.. తన ఆచూకీ చెప్పనందుకు పార్టీ కార్యకర్తలకు ప్రజ్వల్ రేవణ్ణ క్షమాపణలు చెప్పారు. ప్రజ్వల్ విదేశాలకు పరారై నెల రోజులైంది. ఇప్పటి వరకు అతని ఆచూకీని స్పెషల్ ఇన్విస్టిగేషన్ ఫోర్స్ గుర్తించ లేక పోయింది. నాలుగు సార్లు నోటీసులు, ఒక అరెస్టు వారెంటు, బ్లూ కార్నర్, రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. దౌత్య పాస్‌పోర్టు రద్దు చేసేందుకు కేంద్ర విదేశాంగ శాఖ చర్యలు చేపట్టింది. విచారణకు హాజరు కావాలని ఆయన తండ్రి హెచ్‌డీ రేవణ్ణ, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ బహిరంగ విన్నపాలు చేశారు.

# ప్రశాంతంగా ఉప ఎన్నిక పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)










వరకు వరంగల్ లో 30 శాతం పోలింగ్ నమోదైంది. జనగామ జిల్లాలో 28.38 శాతం, హనుమకొండ జిల్లాలో 32.90 శాతం, వరంగల్ జిల్లాలో 31.05 శాతం, మహబూబాబాద్ జిల్లాలో-28.49 శాతం, భూపాలపల్లి జిల్లాలో 27.69 శాతం పోలింగ్ నమోదు కాగా ములుగు జిల్లాలో 31.99 శాతం ఓటింగ్ నమోదైంది. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, భార్యతో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని పోలింగ్ బూత్ లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం భువనగిరి జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ తో కలిసి సందర్శించారు. అటు హనుమకొండలోని పింగిలి జూనియర్ కళాశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఓటేశారు. ఇటు నకిరేకల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సతీ సమేతంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్గొండ జిల్లా హాలియాలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్. మరోవైపు సూర్యాపేట జిల్లా మఠంపల్లిలో నల్గొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానం పూడి సైదిరెడ్డి సైతం ఓటేశారు. హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మూడు జిల్లాల పరిధిలో ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ జరుగుతోంది. మొత్తం 600 పోలింగ్ బూత్ ల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 4లక్షల 63వేల 839 మంది ఓటర్లు ఉండగా అత్యధికంగా పురుష ఓటర్లే ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్షా 73వేల 406 మంది, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో లక్షా 23వేల 985 మంది, నల్గొండ ఉమ్మడి జిల్లాలో లక్షా 66వేల 448 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఖఖమ్మం నగరంలో 57 పోలింగ్ కేంద్రాలున్నాయి. బ్యాలెట్ పద్ధతిలో ఎమ్మెల్సీ ఎన్నిక ప్రారంభం అయ్యింది. పోలింగ్ కోసం 129 బ్యాలెట్ బాక్సులను అధికారులు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్‌తో పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు నల్గొండలోని స్ట్రాంగ్ రూంకు తరలించారు. 12 జిల్లాల్లో ఈ పోలింగ్ కొనసాగింది. బ్యాలెట్ ద్వారా పట్టభద్రుల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. మొత్తం ఓటర్లు 4,63,839, 605 కాగా పోలింగ్ కేంద్రాలు, 807 బ్యాలెట్ బాక్సులున్నాయి. పురుష ఓటర్లు 2 లక్షల 88 వేల 189 మంది, మహిళలు లక్ష 75 వేల 645 మంది, ఇతరులు ఐదుగురు ఉన్నారు.

ఖమ్మం నల్లగొండ వరంగల్' పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. ఓటర్లు పోలింగ్ కేంద్రాల దగ్గర బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించు కుంటున్నారు. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోలైన ఓట్లను జూన్ 5న లెక్కించనున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దాంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. బరిలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాకేశ్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా ప్రేమేందర్ రెడ్డి పోటీపడుతున్నారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని 457 నెంబర్ పోలింగ్ బూత్‌లో ఆయన తొలి ఓటు వేశారు. ఈ పోలింగ్ బూత్ పరిధిలో మొత్తం 673 మంది ఓటర్లు ఉండగా పోలింగ్ ప్రారంభానికి ముందే బూత్‌కు వచ్చిన జగదీశ్ రెడ్డి తొలి ఓటు వేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఈ ఎన్నికల్లో పోలైన ఓట్లను లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు మరుసటి రోజైన జూన్ 5న లెక్కించనున్నారు.

## తెలంగాణలోని... పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్

(మొదటి పేజీ తరువాయి)



దాటింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, మెదక్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, సూర్యాపేట్, నల్గొండ, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, భద్రాది కొత్తగూడెం జిల్లాలకు నేడు వర్ష కురిసే అవకాశం ఉంది. 40-50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. రేపు ఎల్లుండి రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉంటే ఆదివారం తెలంగాణలో రెమాల్ తుఫాన్ బీభత్సం సష్టించింది. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సష్టించింది. ముఖ్యంగా పలు ప్రాంతాల్లో బలమైన గాలులు వీచాయి. దీంతో పలుచోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. భారీ వక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, నాగర్ కర్నూల్, నిజామాబాద్, ఆదిలాబాద్, కలిపి నల్గొండ, సిద్దిపేట, వికారాబాద్ తదితర జిల్లాల్లో గాలివాన కురిసింది. వేర్వేరు ఘటనల్లో మొత్తం 14 మంది చనిపోయారు. దీంతో మతుల కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. వర్షాలు, ఈదురు గాలులకు రాష్ట్రంలో 14 మంది మతి చెందారు. నాగర్ కర్నూలు జిల్లాలో 8 మంది మతి చెందగా శామీర్ పేటలో చెట్టు విరిగిపడి ఇద్దరు మతి చెందారు. మియాపూర్ లో గోడ కూలి మూడేళ్ల బాలుడు, సిద్ధిపేట జిల్లా క్షీరసాగరలో ఇద్దరు మృతి చెందారు.

## మోడీ నేతృత్వంలో... కార్పొరేట్ల దోపిడీని...
# దేవుడే చేయించాడా..!

(మొదటి పేజీ తరువాయి)



సభ్యులెవరూ మోడీ ప్రసంగాన్ని వినడానికి ఇష్టపడేంతగా ప్రధాని భాష స్థాయి పడిపోయిందని అన్నారు. కాగా ప్రస్తుతం దేశంలోని నేతలంతా చివరి దశ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. పాట్నాలోని పాలిగంజ్‌లో భారత కూటమి బహిరంగ సభ జరిగింది. రాహుల్ గాంధీ, తేజస్వి, ఇతర నేతలు కూడా ఈ సమావేశానికి చేరుకున్నారు. ఆ సమయంలో రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్, ఇతర భారత కూటమి నాయకులు వేదికపైకి చేరుకున్నారు. వేదిక అకస్మాత్తుగా విరిగిపోయింది. అయితే అదష్టవశాత్తు ఎవరూ గాయపడలేదు. స్టేజ్ కూలిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వేదిక కూలే సమయంలో మిసా భారతి రాహుల్‌గాంధీ చేయి పట్టుకుని నిలబడ్డారు. కొంత సమయం తర్వాత భద్రతా సిబ్బంది రాహుల్ వద్దకు చేరుకోగా తాను క్షేమంగా ఉన్నానని చెప్పడం వీడియోలో కనిపించింది. మరికొందరు నేతలు వేదికపై తేజస్వి యాదవ్ ను పట్టుకున్నారు. అంతకుముందు పాట్నాలోని భక్తియార్‌పూర్‌లో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీని టార్గెట్ చేస్తూ పలు ప్రశ్నలు సంధించారు. కాగా సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా దేశంలో ఇప్పటి వరకు 6 దశల పోలింగ్ పూర్తయింది. ఆరో దశ ఓటింగ్ మే 25న ముగిసింది. ఏడో, చివరి దశ లోక్‌సభ పోలింగ్ జూన్ 1న ఉంది. ఈ దశలో 57 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఏడు రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్ లో కూడా ఇదే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. చివరి దశ ఎన్నికల ప్రచారంలో ఓటర్లను తమవైపు తిప్పుకు నేందుకు ప్రధాన పార్టీలు ప్రయత్నిస్తున్నాయి.

# తీరం దాటిన రెమాల్ తుపాను

(మొదటి పేజీ తరువాయి)



ప్రభావంతో భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులు ముందుగానే తీరప్రాంతాల నుంచి సుమారు లక్షమంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తుపాను కారణంగా బంగ్లాదేశ్ లో ఇద్దరు మరణించారు. తీర ప్రాంతాల్లో భారీగా వరదలు సంభవించే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి కోల్ కతాలో విమాన సర్వీసులను నిలిపివేశారు. అధికారులు. అలాగే తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలకు వచ్చే, వెళ్లే రైళ్లను తాత్కాలికంగా రద్దు చేశారు. సహాయక చర్యల కోసం 16 బెటాలియన్లు, విపత్తు నిర్వహణ దళాలు సిద్ధంగా ఉన్నాయి. తుపాను కారణంగా నేలకూలిన చెట్లను తొలగించి, కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసే పనుల్లో విపత్తు నిర్వహణ బందాలు నిమగ్నమయ్యాయి. తుపాను తీరం దాటి అల్పపీడనంగా బలహీన పడినా భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ స్పష్టం చేసింది. ప్రజలు ఇళ్లలోనే ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది. పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఈశాన్య రాష్ట్రాల్లో రేపటి వరకూ విస్తారంగా వర్షాలు కురుస్తారని తెలిపింది. మరోవైపు పశ్చిమ గాలుల ప్రభావంతో ఏపీ, యానాంలలో ఉ ష్ణపోత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే సాధార ణం కంటే 2-4 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతాయని, ఉత్తరాంధ్ర, కోస్తా, రాయల సీమల్లో ఒకట్రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వెల్లడించారు. ఈ నెల చివరినాటికి నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని చెప్పారు. మహానగరంలో గరిష్టంగా గంటకు 74 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచగా, నగరం యొక్క ఉత్తర శివార్లలోని డమ్ డమ్ గరిష్టంగా 91 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచినట్లు వాతావరణ కార్యాలయం తెలిపింది. కోల్‌కతాలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో ఉండి, బాధిత నివాసితుల కష్టాలను మరింత పెంచాయి. దక్షిణ కోల్‌కతాలోని బల్లీగంజ్, పార్క్ సర్కస్, ధాకురియా అలీపూర్, పశ్చిమాన బెహాలా, ఉ త్తరాన కాలేజ్ స్ట్రీట్, థాంథానియా కాలీ బారీ అవెన్యూ మరియు సింథిలోని ముఖ్యమైన పాకెట్‌లలోని వీధులు నీటిలో మునిగిపోయాయి. మరోవైపు సదరన్ అవెన్యూ, లేక్ ప్లేస్, చెట్లా, డిఎల్ ఖాన్ రోడ్, డఫెరిన్ రోడ్, బల్లిగంజ్ రోడ్, న్యూ అలీపూర్, బెహాలా, జాదవ్‌పూర్, గోల్‌పార్క్, హతిబాగన్, జగత్ ముఖర్జీ పార్క్, కాలేజ్ స్ట్రీట్ పక్కనే ఉన్న అనేక ప్రాంతాల్లో చెట్లు నేలకూలినట్లు నివేదికలు సూచించాయి. కోల్‌కతాలో దాదాపు 68 చెట్లు నేలకూలాయి. సమీపంలోని సాల్ట్ లేక్, రాజర్‌హత్ ప్రాంతాల్లో మరో 75 చెట్లు నేలకూలాయి. తుఫాను కారణంగా దిఘా, కాక్‌ద్వీప్, జయనగర్ వంటి ప్రాంతాల్లో బలమైన గాలులతో వర్షం కురిసింది. ఇది సోమవారం ఉదయం తీవ్రమైంది. దక్షిణ బెంగాల్‌లోని ఇతర ప్రాంతాలలో హల్దియా (110 మిమీ), తమ్‌లుక్ (70 మిమీ) నింపిత్ (70 మిమీ) భారీ వర్షపాతం నమోదైంది. ఉ త్తర మరియు దక్షిణ 24 పరగణాలు, పూర్బా మేదినీపూర్ జిల్లాలు విస్తతంగా నష్ట పోయినట్లు నివేదికలు పేర్కొన్నాయి. కోల్‌కతా, నదియా, ముర్షిదాబాద్‌తో సహా దక్షిణాది జిల్లాల్లో మంగళవారం ఉదయం వరకు బలమైన ఉపరితల గాలులతో పాటు ఒకటి లేదా రెండు స్పెల్స్‌తో తీవ్రమైన వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేశారు.

## తెలంగాణ...
## అధికారిక చిహ్నాం మారనుంది



(మొదటి పేజీ తరువాయి)

రాసిన జయజయహేకు పచ్చజెండా ఊపారు. అలాగే రాష్ట్ర చిహ్నాం కూడా తెలంగాణకు అద్దంపట్టేలా ఉండాలని ఆకాక్షించారు. ఈ క్రమంలో దానిని మార్చాలని నిర్ణయించారు. అయితే రాష్ట్ర అధికారిక చిహ్నాంను మార్చొద్దని పలువురు రాజకీయ నాయకులు, మేధావులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ కోడ్ టీఎస్ స్థానంలో టీజీ తీసుకొచ్చారు.

టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్‌ను టీఎస్ బదులుగా టీజీగా ఉపయోగిస్తున్నారు. లెటర్ హెడ్స్ రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్‌లైన్ జీవోలు ఇతర అధికారిక వెబ్ సైట్లు ఆన్‌లైన్ జీవోల్లో టీజీగా మార్చారు. ఈ క్రమంలో త్వరలోనే అంటే జూన్ రెండు నాటికి రాష్ట్ర చిహ్నాం అధికారికంగా ఖరారు అయ్యే అవకాశం ఉంది.


## ధూమ్‌ధామ్‌గా...
## తెలంగాణ ఉత్సవాలు



(మొదటి పేజీ తరువాయి)

స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన అమర వీరులకు సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించనున్నారని, అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. డీజీపీ రవిగుప్తా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, శైలజా రామయ్యర్ శ్రీనివాస రాజు జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జూన్ 2న రాష్ట్ర గీతాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించడంతో పాటు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించ నున్నట్లు పేర్కొన్నారు. ట్యాంక్ బండ్‌పై సాయంత్రం 7గంటల నుంచి రాత్రి 9గంటల వరకు రాష్ట్రంలోని అన్ని కళారూపాలతో పెద్దఎత్తున కార్నివాల్ నిర్వహించనున్నట్టు సీఎస్ వివరించారు. శిక్షణ పొందుతున్న 5000మంది పోలీస్ అధికారులు బ్యాండ్ ప్రదర్శన ఇవ్వనున్నారని చెప్పారు. ట్యాంక్ బండ్‌పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేసి హస్త కళలు, చేనేత, స్వయం సహాయక బృందాలు తయారు చేసిన పలు వస్తువులలతోపాటు నగరంలోని పేరొందిన హొటళ్లచే ఫుడ్‌స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిల్లల కోసం పలు క్రీడలతో కూడిన వినోదశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం ఆకర్షణీయమైన బాణసంచా ప్రదర్శన, లేజర్ షో ఉంటుందన్నారు. ట్యాంక్ బండ్‌పై పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున వారికి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సమీక్షలో సంబంధిత అధికారులను ఆదేశించారు.

## మనవరాలిపై అత్యాచారం



(మొదటి పేజీ తరువాయి)

ఐదవ తరగతి చదువుతున్న మనవరాలు పై పలు మార్లు శ్యాంసుందర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్పెషల్ ఫోక్సో జడ్జి ఆనంది నిందితుడు శ్యాముందర్‌కి 20 ఏళ్లు జైలు శిక్ష ఐదు లక్షల జరిమానా విధించారు.

# స్వయం ఉపాధి తోనే యువత ఎదుగుదల

### హోటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెబ్బేరు, మే 27 (నిఘా న్యూస్):** యువత ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల కోసం ప్రయత్నం చేస్తూనే వారి సొంత కాలపై నిలబడేందుకు కావలసిన ఉపాధి మార్గాలను ఎంచుకొని భవిష్యత్తులో రాణించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పేర్కొన్నారు. చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామానికి చెందిన ఉప్పల ప్రవీణ్ కుమార్ రెడ్డి పెబ్బేరు పట్టణంలో ఏర్పాటు చేసుకున్న బావర్చి హోటల్ ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు ఉద్యోగాలను పొందేందుకు ప్రయత్నాలు చేస్తూనే స్వయం ఉపాధిపై దృష్టి సారించి ఇలాంటి ఉపాధి మార్గాలను ఎన్నుకొని భవిష్యత్తులో రాణించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు అశ్విని సత్యనారాయణ, అక్కమ్మ, భాను ప్రకాష్ రెడ్డి, సురేందర్ గౌడ్,గుమ్మడం వెంకట్రాంరెడ్డి, శ్రీరంగాపురం మండ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో అభివృద్ధి పనులను వేగవంతం చేయండి



**ఉప్పల్, మే 27 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఒకవైపు కొత్త పనులకు నిధుల మంజూరుతో పాటు పాత పనులను వేగంగా సాగేలా చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజక వర్గంలో జరుగుతున్న పలు రకాల అభివృద్ధి పనుల తీరుపై సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షించారు. అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా చూసుకోవాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డికి ఈ సందర్భంగా సూచించడం జరిగింది. ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లో రూ.27 కోట్లతో మంచి నీటి సరఫరా, ఇతర అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. చిల్కానగర్ డివిజన్ లో చిల్కానగర్ బోడుప్పల్ సరిహద్దు కాలనీలలో మురుగు సమస్య పరిష్కారానికి రూ.1.50 కోట్లతో పనులు, ఉప్పల్ డివిజన్ లోని సెవెన్ హిల్స్ కాలనీ, పద్మావతి కాలనీ, ఆనందనగర్, శ్రీ శ్రీ నగర్ కాలనీ, గణేష్ నగర్, తదితర కాలనీ లో రూ.3.98 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు త్వరితగతిలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించడంతో పాటు పండ్లను పర్యవేక్షించాలని పరమేశ్వర్ రెడ్డికి సూచించారు.

# అన్నపూర్ణ కాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్ పర్యటన



**మౌలాలి, మే 27 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో స్థానిక సమస్యలు, ఖాళీ ప్లాట్ లో ఉన్నమినీడంపింగ్‌ను సందర్శించి చాలా రోజులుగా పేరుకుపోయిన చెత్త చెదారం తొలగింపుకు మున్సిపల్ అధికారులతో చర్చించి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ ఖాళీ ప్లాట్ లో భారీమొత్తంలోచెత్త ఉండడం వల్ల స్థానిక ప్రజలకు ఇబ్బందికరంగా, దుర్వాసనతో కూడిన వాతావరణం అనారోగ్యాలకు కారణంగా ఏర్పడే అవకాశం లేకపోలేదని అన్నారు. అలాగే కాలనీలో చాలా రోజులుగా పేరుకు పోయిన మరియు వర్షాల కారణంగా కూడా పేరుకు పోయిన చెత్తనంత కూడా పూర్తిగా తొలగించే విధంగా అధికారులతో చర్చించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పాండాల నరసింహ గౌడ్, సెక్రెటరీ సంజయ్ నాయక్, ఆర్గనైజర్ సెక్రెటరీ రాజమల్లు, కాలనీ పెద్దలు మహిళలు కాలనీ వాసులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 1959 లో.. పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించిన నెహ్రూ



### అలనాటి ఘటనలను గుర్తు చేసిన ఎమ్మెల్యే

**పెబ్బేరు, మే 27 (నిఘా న్యూస్):** భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూని వనపర్తి నేల ఎల్లప్పటికి గుర్తుంచుకుంటుందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. 1959 అక్టోబర్ 11న మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంబించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ప్రధానమంత్రిగా కొనసాగిన జవహర్ లాల్ నెహ్రూకి చిన్న పిల్లలంటే చాలా ఇష్టమని ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టత కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఛీర్ల చందర్,మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్,వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ,వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు చీర్ల సత్యం,జంపన్న, కృష్ణ బాబు యాదగిరి,మధు గౌడ్, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి,మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మైనార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రహీం,పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు సత్యశీల రెడ్డి,చుక్కరాజు బొంబాయి మన్నెంకొండ నందిమల్ల చంద్రమౌళి,లతీఫ్,కో ఆప్షన్ నెంబర్ కైరున్ షఫీ,ఎంపీటీసీ నాగరాజు నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఆహారంతో.. రోగాలను అంటిస్తున్న హొటల్లు

- కరీంనగర్ జిల్లాకు ఫుడ్ ఇన్ స్పెక్టర్ ని నియమించాలి
- ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి



**కరీంనగర్, మే 27 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లాకి పూర్తిస్థాయి ఫుడ్ ఇన్స్పెక్టర్ లేదని పక్క జిల్లా నుండి అధికారులు వచ్చి తనిఖీలు చేయాల్సిన దుస్థితి నెలకొనడం సిగ్గుచేటని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బ్రాహ్మణ పెల్లి యుగంధర్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ లేకపోవడం వల్ల హొటల్,రెస్టారెంట్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు విచ్చలవిడిగా ఇష్టాను రీతిలో కుళ్ళిపోయిన వస్తువులను వాడుతూ ప్రజల ఆరోగ్యాలను నాశనం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ నగరంలో వందలాది హొటల్లు, రెస్టారెంట్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో అనతి కాలంలో వెలిసాయని వాటిల్లో కల్తీ మాంసం, కల్తీ నూనె, అల్లం వెల్లులి,నాసిరకం వస్తువులను వాడుతున్నావని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఫిర్యాదులు చేస్తే కనీస స్పందించే అధికారి లేక పోవడంతో విచ్చలవిడిగా వారికి తోచినట్లు ఆహార పదార్థాలను తయారు చేస్తూ ప్రజలను అనారోగ్య పాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నిన్న తనిఖీలు చేసిన శ్వేత హొటల్లో తూతూ మంత్రంగా తనిఖీలు చేశారని కనీసం హొటల్ సీజ్ చేయలేదని నోటీసులతో అధికారులు చేయి దులుపు కోవడం సరికాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటి తప్పులు దొర్లకుంట ఉంటాయని ఫుడ్ అధికారులు ప్రజారోగ్యంపై దృష్టి సారించి నిత్యం తనిఖీలు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. కరీంనగర్ నగరంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న హొటల్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, అనేక రకాల తినుబండారాల దుకాణాలు పుట్టగొడుగుల పుట్టగొస్తున్న నాణ్యత కొరవడిందని ప్రజల వద్ద మాత్రం వందలాది రూపాయలు దండుకుంటూ నాణ్యత లేని ఆహారం పెడుతున్నారని దీనిపై దృష్టి సారించి నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ పెల్లి యుగంధర్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# నిర్మాణ పనుల్లో నాణ్యత తప్పనిసరి: గీత



**చిలుకా నగర్, మే 27 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్‌లోని సాయిరాం నగర్, కాలనీలో సీవరేజ్ పైప్ లైన్ పనులను సోమవారం కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్షన్లో ఇచ్చిన ప్రతి హామీ దశలవారీగా తీరుస్తానని కాలనీ అసోసియేషన్ సభ్యులతో వాటర్ వర్క్స్ ఏజీఎం సత్యనారాయణతో కలిసి జరుగుతున్న సీవరేజ్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించడం జరిగింది. ఎన్నికల కారణంగా ఆలస్యమైన పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని వచ్చే వర్షాకాలం కల్లా ఎటువంటి ఇబ్బందులు ప్రజలకు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా కాంట్రాక్టర్ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు దగ్గరుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఏదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండజగన్‌బాలు శ్యామ్ సాయిరాం నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు దుర్గాప్రసాద్ నరసింహ వేణుగోపాల్ రెడ్డి, వర్మ, సాంబశివ శాస్త్రి, రూమి,మల ప్రసాద్, సునంద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సరళిని పరిశీలించిన నున్న



**వైరా, మే 27 (నిఘా న్యూస్):** వైరా నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పరిశీలించారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఉపఎన్నికల సందర్భంగా సోమవారం వైరా నియోజకవర్గం కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం, సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు గ్రాడ్యుయేట్లు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, నాయకులు గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి నాగేశ్వరరావు పనితి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో బాలికలకు ఉచిత శిక్షణ: రేఖ



**ఖమ్మం టౌన్, మే 27 (నిఘా న్యూస్):** సెల్ఫ్ డిఫెన్స్ పర్ గర్ల్స్ సమ్మర్ క్యాంప్ కరాటే ప్రాక్టీస్ కు ఆడపిల్లలు ప్రతిరోజూ కరాటే సమ్మర్ క్యాంప్ సద్వినియోగం చేసుకుంటున్నారని మంచి స్పందన వస్తోందని ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ కోచ్ ఎం సాయిరేఖ బ్లాక్ బెల్ట్ (థర్డ్ డాన్) తెలిపారు. సోమవారం పెవిలియన్ గ్రౌండ్ నందు జరుగుతున్న కరాటే ప్రాక్టీస్ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడపిల్లలు ఎక్కడో ఒకచోట ఏదో ఒకరకంగా పురుషుల నుండి దాడులు ఎదుర్కొంటున్నారని అటువంటి దాడులను అరికట్టేందుకు ఆడపిల్లల ఆత్మ రక్షణ కోసం శారీరక దృఢత్వం పెంపొందించుకునేందుకు కరాటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సెల్ఫ్ డిఫెన్స్ పర్ గర్ల్స్ పేరుతో ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచితంగా క్యాంపు అనంతరం తక్కువ ఫీజులతో రెగ్యులర్ కరాటే స్కూల్ అనుభవజ్ఞులైన ట్రైనర్లతో నిర్వహిస్తున్నట్లు సాయిరేఖ తెలియజేశారు. ఆసక్తి ఉన్న ఆడపిల్లలు ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



**నాగార్జున సాగర్, మే 27 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో మొత్తం 733 ఓటర్లు ఉండగా 492 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెద్దవూర మండల ఎంపీపీ చేన్ను అనురాధ రెడ్డి తమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం వరకు ప్రశాంతంగా ముగిశాయని, అందులో పురుషులు 271, మహిళలు 221 ఓటు హక్కు వినియోగించుకున్నారని పోలింగ్ శాతం 67.2 నమోదయిందని ఎన్నికల అధికారి తెలిపారు.

# సివరేజ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



**రామంతపూర్, మే 27 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ రామ్ శంకర్ నగర్ లో రూ.12 లక్షల వ్యయంతో చేపడుతున్న సివరేజ్ పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి సోమవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామశంకర్ నగర్ కాలనీవాసులు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు అవసరమైన నిధులు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రామ్ శంకర్ నగర్ లో సివరేజ్ పనులు ప్రారంభం కావడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ బండారు శ్రీవాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో రామ్ శంకర్ నగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు ఎండి ముస్తాబాద్ తదితరులు పాల్గొన్నారు.

# జీలుగు జనుము విత్తనాల పంపిణీ

### సింగిల్ విండో చైర్మన్ వెంకట రెడ్డి



**ధర్మపురి, మే 27 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నోముల వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం రైతులకు జనుము విత్తనాలు పంపిణీ చేశారు. జనుము 40కేజీల బస్తా ధర రూ.1448/-, జీలుగు 30కేజీల బస్తా ధర రూ.1116/- అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పత్తిపాక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని వివిధ గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఫ్యాషన్ కోర్సులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు

### ఒకేషనల్ వృత్తి విద్య కోర్సులకు ప్రాధాన్యత

### నిఫ్డ్ డైరెక్టర్ కన్నెబోయిన రాము యాదవ్

**హైదరాబాద్, మే 27 (నిఘా న్యూస్):** పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థుల్లో ఒక అయోమయం ఉంటుంది. ఏ కోర్సులో చేరాలని అందరూ బైపీసీ ఎంపీసీ, ఎంఇసి, సిఇసి, హెచ్ఈసి లేదా పాలిటెక్నిక్ అనే కొన్ని కోర్సులకు మాత్రమే శ్రద్ధ చూపిస్తూ ఉంటారు. ఇందులో ఏ కోర్సుల్లో చేరిన మళ్లీపై చదువులు చదివితేనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. అలాగే చదువులో వెనుకబడిన విద్యార్థులలో ఒక భయం కూడా ఉంటుందన్నారు. కొంతమంది విద్యార్థులకు ఏదైనా కొత్తగా ఆసక్తికరమైన విషయాలను నేర్చుకోవాలని ఉంటుంది అలాంటివారు చక్కగా ఒకేషనల్ కోర్సులను ఎంచుకోవచ్చు ఒకేషనల్ కోర్సు అంటే వృత్తి విద్(స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం) కాబట్టి చదువులో కాస్త వెనుకబడిన విద్యార్థులు కూడా సులువుగా నేర్చుకోవచ్చు. ఈ ఒకేషనల్ కోర్స్ తోపాటు బ్రిడ్జి కోర్స్ ద్వారా మళ్ళీ డిగ్రీని కూడా యధావిధిగా చదువుకోవచ్చు. స్కిల్ డెవలప్మెంట్ కోర్సు కాబట్టి మహిళలకు బాగా నచ్చేది ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ ఇందులో విద్యార్థులు కూడా శ్రద్ధ కనబరుస్తారు. పదో తరగతి తర్వాత విద్యార్థు లు ఇంటర్ లాగానే ఈ రెండు సంవత్సరాల సీజీటీ కమర్షియల్ గవర్నమెంట్ టెక్నాలజీ అనే ఒకేషనల్ కోర్సు ఉంటుంది. ఈ కోర్సు ప్రాముఖ్యత చాలా మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన లేకపోవడం వల్ల చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రోత్సాహం అందడం లేదు. ఈసీజీటీ ఒకేషనల్ వృత్తివిద్య కోర్సును పూర్తిచేసిన వారికి అనేక రంగాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నట్లు






ముఖ్యంగా తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రభుత్వ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ లో పనిచేయుటకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ ఉద్యోగాలకు మన రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు అనగా 20 ఏప్రిల్ 2017, 24 ఏప్రిల్ 2024 టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్లను జారీ చేసింది. అదే విధంగా మన కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంలో(నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020) ని అనుసరించి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ ఒకేషనల్ ఎడ్యుకేషన్ కచ్చితంగా ఉండేలా చేశారు. రోజురోజుకు ఈ ఒకేషనల్ వృత్తి విద్యా కోర్సులు చేసిన వారికి ప్రభుత్వ అవకాశాలతో పాటు అనేక ఉపాధి, ఫ్యాషన్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు భారీగా పెరిగిపోతున్నాయి. స్వయం ఉపాధి వారికీ కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఇ( మినిస్ట్రీ ఆఫ్ మీడియం అండ్ స్మాల్ ఇంట్రెప్రెనేర్) ద్వారా పది లక్షల రుణాన్ని అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం 2023 మార్చి 18 తారీఖున తెలంగాణలో కాకతీయ మరింత ఊతమిచ్చే మెగా టెక్స్ టైల్ పార్క్ ని మంజూరు చేయడంతో ప్రత్యక్షంగా లక్ష ఉద్యోగాలు పరోక్షంగా రెండు లక్షల ఉద్యోగ అవకాశాలకు రూపకల్పన జరిగింది. ప్రస్తుతం ఉన్న ఈ ఫ్యాషన్ పోటీ ప్రపంచంలో ముఖ్యంగా మహిళల్లో పట్టణ, గ్రామీణ యువత స్వయంగా బోటిక్లను ప్రారంభించి వ్యాపారంలో రాణిస్తున్నారు. ఎలా చూసిన మార్కులతో సంబంధం లేకుండా 70 శాతం ప్రాక్టికల్స్ 30 శాతం థియరీతో సబ్జెక్టులు ఉంటాయి. కాబట్టి చదువులో వెనుకబడిన విద్యార్థులు కూడా ఈ కోర్సు ఎంచుకొని తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోగలుగుతారు. హైదరాబాదులో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ సంస్థ డైరెక్టర్ కన్నెబోయిన రాము యాదవ్ మాట్లాడుతూ పూర్వం ఒకేషనల్ వృత్తి విద్యా కోర్సుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేసిన అనుభవంతో ఈ వృత్తి విద్య కోర్సుపై ప్రత్యేక శ్రద్ధతో కోర్సును అందిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ తెలిపారు. ఆసక్తి గలవారు ఫోన్: 9030610033/ 9030610022/ 9030610055 నెంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు.

# బిఆర్ఎస్ నేత రాగుల ప్రవీణ్ మృతి



## అంతిమ యాత్రలో పాడే మోసిన ఎమ్మెల్యే కాలేరు



**అంబర్ పేట్, మే 27 (నిఘా న్యూస్):** అంబర్ పేట నరేంద్రనగర్ కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాగుల ప్రవీణ్ (42) మృతి చెందారు. ఆదివారం అర్ధరాత్రి ఆయనకు గుండె పోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆయనను కాచిగూడ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కొద్దిసేపటికి ఆయన తుదిశ్వాస విడిచారు. ప్రవీణ్ కు భార్య ముగ్గురు సంతానం. కాగా బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పని చేసిన ప్రవీణ్ అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ మేరకు సమాచారం అందుకు ఆయన బంధువులు, స్నేహితులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రవీణ్ మృతదేహానికి నివాళులర్పించారు. సాయంత్రం హర్రాస్ పెంట స్మశాన వాటికలో ప్రవీణ్ అంతక్రియలు జరిగాయి. ప్రవీణ్ అంత్యక్రియలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొని పాడే మోశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ఆకస్మిక మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రవీణ్ మరణం పార్టీకి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం తప్పనిసరి

## చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.జ్యోత్స్న



**తాండూరు, మే 27 (నిఘా న్యూస్):** చిన్నారులు ఆరోగ్యంగా ఎదగాలంటే, చిన్నారులకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం తప్పనిసరి అందించాలని చిన్నారుల వైద్య నిపుణులు డాక్టర్ జోత్స్న చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. చిన్నారులు ఎదగడానికి తల్లిపాలతో పాటు శరీరానికి అనుబంధ పోషక విలువలు కలిగిన మెత్తటి ఆహారం తప్పనిసరి అందించాలని స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జ్యోత్స్న మాట్లాడుతూ తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మూర్తి ఆధ్వర్యంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు నవజాత శిశువులకు, చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. నవజాత శిశువు పుట్టినప్పుడు నుండి, 6 నెలలు నిండే వరకు శిశువు ఎదుగుదలకు కావలసిన పోషకాలు తల్లి పాలలో సమృద్ధిగా లభిస్తాయని తెలిపారు. అయితే 6 నెలల అనంతరం శిశువు శరీర ఎదుగుదలకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించడం మొదలుపెట్టాలని పేర్కొన్నారు. మెత్తటి ఆహారాన్ని తల్లి నిదానంగా, ఓపికగా చిన్నారులకు తినిపించాలని వెల్లడించారు. తల్లిలో ఉండే సహన గుణాన్ని వెల కట్టలేమనే విషయాన్ని అందరికీ తెలిసిందే అని తెలిపారు. ప్రారంభ దశలో తక్కువ మోతాదులో మెత్తటి ఆహారాన్ని తినిపించాలని తెలిపారు. క్రమంగా చిన్నారులకు తినిపించే మెత్తటి ఆహారం మోతాదు శాతాన్ని పెంచాలని సూచించారు. అదేవిధంగా ఇంట్లో చేసే ఆహారాన్ని తినిపించాలని వెల్లడించారు. ఉడికించి మెత్తగా తయారుచేసిన అన్నం పప్పు, పాయసం తో పాటు గుజ్జుగా ఉడికించిన కూరగాయలలో రెండు మూడు చుక్కల నూనె లేదా నెయ్యి కలిపి తినిపించడం ఉత్తమమని తెలిపారు. అరటిపండు, బొప్పాయి పండు, తదితర మెత్తటి పండ్లు తినిపించాలని పేర్కొన్నారు. దీంతోపాటు చిన్నారుల వయసు పెరిగే కొద్దీ డాక్టర్ల సూచనల ప్రకారం తగు ఔషధాలు చిన్నారులకు అందేలా చూడాలని కోరారు. విటమిన్ డి, మల్టీ విటమిన్, ఐరన్, చుక్కల మందు ఇవ్వవలసి ఉంటుందని సూచించారు. అదేవిధంగా ఏ విటమిన్ ద్రావణం ఇవ్వవలసి ఉంటుందని పేర్కొన్నారు. చిన్నారులకు పట్టించే తల్లిపాలు అమృతంతో సమానం అనే విషయాన్ని చిన్నారుల తల్లులు విస్మరించకూడదని గుర్తు చేశారు. పైన సూచించిన విటమిన్లు, ద్రావణం, చుక్కల మందు చిన్నారులకు సమయానుసారంగా అందితే, భవిష్యత్తులో వారికి ప్రాణాంతక, దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరవని స్పష్టం చేశారు. చిన్నారుల ఎదుగుదలలో తల్లులు ప్రత్యేక కృషి చేస్తారని ఆకాంక్షించారు.

# కామ్రేడ్ ముదిగొండకు సిపిఐ నివాళి



**వలిగొండ, మే 27 (నిఘా న్యూస్):** భువనగిరి మండల సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ ముదిగొండ రాములు మృతికి సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ, మండల కమిటీ తరఫున సంతాపాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ తెలిపారు. రాములుసొంతగ్రామమైన బస్వాపురంలో కామ్రేడ్ రాములు భౌతిక కాయానికి సిపిఎం తరుపున పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్ రాములు మృతి కష్టజీవులకు కార్మికులకు ప్రజాతంత్ర వాదులకు ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. రాములు రజక వృత్తిదారుల సమస్యల పైన ఉమ్మడి జిల్లాలో అనేక ఉద్యమాలకు నాయకత్వంవహించిపనిచేశాడని,సిపిఐమండల కార్యదర్శిగా ఈ మండలంలో వామపక్ష పార్టీలు తీసుకున్నా అనేక కార్యక్రమాల్లో ఐక్య ఉద్యమాలలో ముందుండి పని చేశారని, వామపక్షా ఐక్యతకు కృషి చేశాడని వారి అకాల మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని వారి ఆశయ సాధన కోసం వామపక్ష వాదుల కృషి చేయవలసిన అవసరం ఉందని తెలిపారు.వారి కుటుంబ సభ్యులనుపరామర్శించిప్రగాఢసానుభూతినితెలిపారు.ఇంకాఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, మండల కమిటీ సభ్యులు రాసాల వెంకటేశం శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య సభ్యులు మధ్యపురం బాల్ నర్సింహ, ఉడుత విష్ణు మచ్చ భాస్కర్ ముదిగొండ కృష్ణ ఉడుత వెంకటేశం రాసాల దేవేందర్ యం.ఏ.రహీమాన్ రాసాల ఐలయ్య ఉడుత ధషరత నరాల వెంకటేశం కావడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో ముగిసిన ఉప ఎన్నిక




**కారేపల్లి, మే 27 (నిఘా న్యూస్):** ఖమ్మం, వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎన్నికలు సోమవారం సింగరేణి మండలంలో చివరి నిమిషం వరకు విజయవంతంగా కొనసాగింది. ఉదయం 8 గంటల నుంచి ఓటర్లు బారులు తీరి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై రాజారామ్, తహశీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో సురేందర్ పర్యవేక్షణలో విజయవంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఓట్ల అభ్యసన, పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఓటర్లను ఓటింగ్ కేంద్రానికి మొబైల్ ఫోన్స్, బ్యాగ్స్, పెన్నులు ఏ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకుండా పకడ్బందీగా తనిఖీ చేపట్టారు. సింగరేణి మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పట్టభద్రులు ఎన్నికల పోలింగ్ బూతులు 384లో 572 మేల్, 301 ఫిమేల్ ఓట్లు మొత్తం 873 ఓట్లు నమోదయ్యాయి. 385 పోలింగ్ బూత్ లో మేల్ 295, ఫిమేల్ 161 మొత్తం 456 ఓట్లు నమోదయ్యాయి. 385/ ఏ లో మేల్ 280, ఫిమేల్ 171 మొత్తం ఓట్లు 451 ఓట్లు నమోదు అయ్యాయి. సింగరేణి మండల వ్యాప్తంగా 2,794 ఓట్లకు గాను 1780 పట్టభద్రుల ఓట్లు నమోదు అయ్యాయి. మొత్తం పర్సంటేజ్ 63 గా నమోదయింది. అనంతరం సెక్టర్ ఆఫీసర్, మండల అధికారుల పర్యవేక్షణలో బాక్సులను సీజ్ చేసి జిల్లాకు తరలించడం జరిగింది. చివరి నిమిషం వరకు కొనసాగిన పోలింగ్ వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, బి ఎల్ వో లు, ఎన్నిక ప్రశాంతంగా జరుగుటకు కృషి చేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ నేతలు



**ఏటూరు నాగారం, మే 27 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల సెంటర్ లో సోమవారం జరిగిన వరంగల్,ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు (పట్టభద్రులు) తమ ఓటు హక్కు ను విజయవంతంగా వినియోగించుకోవడం జరిగిందని మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు చిటమట రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్, టౌన్ ఉపాధ్యక్షులు మామిడి రాంబాబు,గద్దల సత్యనారాయణ,సొసైటీ డైరెక్టర్ వంగపండ్ల రవి, సర్దార్ పాషా, కే.రంజిత్, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్,వావిలాల పెద్ద ఎల్లయ్య, జిమిడ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్పొరేషన్ భవనాన్ని పరిశీలించిన మేయర్




**రాజేంద్రనగర్, మే 27 (నిఘా న్యూస్):** అన్ని హంగులతో నిర్మితమై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్యాలయ నూతన భవనాన్ని పరిశీలించిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతా గౌడ్ డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో నూతన కార్పొరేషన్ భవనాన్ని నిర్మించడంతో కార్పొరేషన్ ప్రజలకు ఇబ్బందులు తొలగిపోయాయని అన్నారు. ప్రజలకు మెరుగైన పాలనే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శరత్ చంద్ర కార్పొరేటర్లు నిఖిల సంగారెడ్డి అనిత వెంకటేష్,అస్లాం బిన్ అబ్దుల్లా రవీందర్ రెడ్డి, ప్రశాంత్ నాయక్, నాయకులు ప్రేమ్ గౌడ్, రాజిరెడ్డి,సంగారెడ్డి, గోపాల్ ముదిరాజ్ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

### ఎంఈఓ జయరాజు



**కారేపల్లి, మే 27 (నిఘా న్యూస్):** సింగరేణి మండల కేంద్రంలో జడల కాంప్లెక్స్ లో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన కె.వి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు సంబంధించిన ఏర్పాట్లను మండల ఎంఈఓ జయరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నూతన పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాలనుసారం అన్ని అనుమతులు తప్పనిసరిగా ఉండాలని కోరారు. పాఠశాలకు సంబంధించిన 43 అంశాలపై పూర్తిస్థాయిలో ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ అంశాలలో ఎటువంటి లోపాలు ఉన్నా పర్మిషన్ కు అనుమతించబడదని అన్నారు.

## విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

### సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి



**ముస్తాబాద్, మే 27 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో భారీ గాలి దుమారం కారణంగా ముస్తాబాద్ నామాపూర్ గూడెం మోర్రపూర్,ఆవునూర్, కొండాపూర్ గ్రామాల్లో ఎక్కడికక్కడ చెట్లు విరిగిపడడంతో కరెంట్ స్తంబాలు విరిగి కరెంట్ తీగల తెగిపోవడం జరిగింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి సెస్ సిబ్బందితో మిడిల్ పోల్స్ దగ్గరుండి వేయించి విద్యుత్ మరమ్మతులు చేయించారు. వారితో పాటు ఏఈ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చేవేళ్లలో కేవీఆర్ విజయం ఖాయం



**బాలాపూర్, మే 27 (నిఘా న్యూస్):** వచ్చే పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు అన్నారు. సోమవారం చేవేళ్ల పార్లమెంటు బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీజేపీ, బీజేవైఎం, పార్టీ అనుబంధ మోర్చాల నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ల బీజేపీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల సరళిని పరిశీలించిన వైరా ఎమ్మెల్యే



**కారేపల్లి, మే 27 (నిఘా న్యూస్):** సింగరేణి మండల కేంద్రంలో ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సోమవారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నాయక్ సింగరేణి మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సరళని పరిశీలించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకొని కార్యకర్తలను కలుసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ప్రవేశించి ఓటింగ్ సరళని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు మంజుల, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి టోని, రామ్మూర్తి నాయక్, నర్సింగ్ శ్రీనివాసరావు, భీముడు నాయక్, వెంకటేశ్వర టెంపుల్ చైర్మన్ ఐలయ్య, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, వాణిజ్య ఉపాధ్యక్షులు సురేందర్ మణియర్, మైనార్టీ నాయకులు తాజుద్దీన్,సొసైటీ డైరెక్టర్ హీరాలాల్,మాజీ సొసైటీ డైరెక్టర్ ఆదేర్ల రాములు, మాజీ వార్డు సభ్యులు ఆదేర్ల రామారావు, తొగర శ్రీను, రామారావు, చిగుర్తి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం ముందస్తు సమస్యలు పరిష్కరించాలి



**ఉప్పల్, మే 27 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ లో ప్రజా సమస్యలను పరిష్కరించాలని వర్షాకాలం ముందస్తు చర్యలు చేపట్టాలని ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ జలమండలి అధికారులను బిజెపి నాయకులు కలిసి పలు సమస్యలను దృష్టికి తీసుకువెళ్లారు. వర్షాకాలంలో తీసుకున్న ముందస్తు చర్యల పై,పారిశుద్ధ్య, డ్రైనేజీ,అక్రమ కట్టడాలు మంచినీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను వర్షాకాలంలో తలెత్తే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఉప్పల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోరిగే కృష్ణ, ఓబీసీ మోర్చా ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ రావుల బాలక్రిష్ణ గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మద్దెల పద్మ, డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు దువ్వాల రమేష్, యువ మోర్చా డివిజన్ అధ్యక్షులు ఈదులకంటి నవీన్ గౌడ్, శాంత రామ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ బాట పట్టిన అదనపు కలక్టర్

### నీటి సరఫరాపై సమీక్ష



**సంగారెడ్డి, మే 27 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా అదనపు కలక్టర్ సోమవారం వివిధ కాలనీలలో నీటి సరఫరా పై అరా తీశారు. పట్టణంలో బస్తి బాట పట్టారు. సంగారెడ్డిలో ముడు రోజుల్లోగా మంచి నీరు సరఫరా కావడం లేదనివాస్తవం కాదని, ఒక్క ఆదివారం మాత్రమే అరు వార్డుల్లో మాత్రమే నీరు సరఫరా కాలేదని తెలిపారు. సంగారెడ్డి పట్టణలో మంజీరా నీటి 600 మీటర్ల ఇంటెక్ పైప్ లైన్ మరమత్తులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మరమత్తులు జరుగగానే నీటిని సరఫరా చేయడం జరుగుతుందనీ తెలిపారు. మరమత్తులు చేసిన ప్రదేశాలను జిల్లా అదనపు కలక్టర్ మున్సిపల్ కమిషనర్ తో కలసి పరిశీలించారు. ఐదో వార్డుల్లో పర్యటించి నీటి సరఫరా ఇబ్బందులు గూర్చి ప్రజలను అడిగి తెలుసు కున్నారు. పట్టణ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మున్సిపాలిటీకి మంజీరా నుంచి సంవృద్ధిగా నీరు సరఫరా జరుపనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన బీజేపీ నేతలు



**బాలాపూర్, మే 27 (నిఘా న్యూస్):** బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ సింగల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి మీర్పేట్ కార్పొరేటర్లతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ 14 సీట్లు గెలుచు కుంటుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశంలో బీజేపీ మూడవసారి అధికారం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వేముల నరసింహ రవినాయక్, జిల్లెల ప్రభాకర్ రెడ్డి గౌరీ శంకర్, కిషోర్ ఎడ్ల మల్లేష్ పాల్గొన్నారు.

## ఓటేసిన ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ, మే 27 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా వలిగొండ మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటును వినియోగించుకున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కుంభం కీర్తిరెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు కబ్జాను తొలగించిన అధికారులు



**రాజేంద్రనగర్, మే 27 (నిఘా న్యూస్):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యాదాద్రి కాలనీలో దర్జాగా రోడ్డును కబ్జా చేసి ఏకంగా ప్రహరీ గోడనే నిర్మించిన ఘనులు. రోడ్డును కబ్జా చేసి ప్రహరీ గోడను నిర్మించారని మున్సిపల్ అధికారులకు స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేశారు.దీంతో స్పందించిన అధికారులు ప్రహరీ గోడను జెసిబి సహాయంతో నేలమట్టం చేశారు.మళ్లీ రహదారికి అడ్డంగా గోడను నిర్మించాలని చూస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.జాగీర్ టౌన్ ప్లానింగ్ హెచ్ఎండిఏ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వేములకొండ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**వలిగొండ, మే 27 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం వేములకొండ గ్రామం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వేములకొండ 2003-2004 సంవత్సరం ఎస్ ఎస్ సి విద్యార్థిని విద్యార్థులు 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని వారి బాల్య దశలో మధురమైన జ్ఞాపకాలను చిలిపి మాటలు గుర్తు చేసుకుంటూ ప్రస్తుతం ఒకరిని ఒకరు ఏ ఉద్యోగ రీతిలో పనిచేస్తున్నారని ఒకరినొకరు అనుకుంటూ అందరం ఒకే కట్టు మీద ఉంటూ మన సాధకబాధకాలను పాలు పంచుకుంటూ చూసుకుంటూ మనం ఎల్లప్పుడూ ఒకే రీతిలో ఉండాలని గుర్తు చేసుకున్నారు. అలాగే మనకు విద్య బోధన నేర్పించిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## పారదర్శకంగా ఓట్ల లెక్కింపు



**విశాఖపట్నం, మే 27 (నిఘా న్యూస్):** పొరపాట్లకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని అధికారు లందరూ సమాయత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి మల్లికార్జున పేర్కొన్నారు. జూన్ 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియపై విశాఖ ఉడా చిల్డ్రన్స్ ఏరియాలో సోమవారం నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ సదస్సులో ఆయన మాట్లాడారు పలు అంశాలపై సూచనలు చేశారు.

## నావంద్గి సహకార సంఘం సమావేశం

### సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి



**తాండూరు, మే 27 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి అధ్యక్షతన సొసైటీ డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధి నిమిత్తం పలు అంశాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా స్టాఫ్ అసిస్టెంట్ వెంకటయ్య ఆధ్వర్యంలో గతంలో చెనగల కొనుగోలు ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడంతో సంబంధిత అధికారులు విధుల నుంచి తొలగించడం జరిగింది. ఈ విషయంలో వెంకటయ్య న్యాయస్థానానికి ఆశ్రయించగా న్యాయస్థానం స్టాఫ్ అసిస్టెంట్ వెంకటయ్యను తిరిగి విధులలో చేర్చుకోవాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. న్యాయస్థానం ఉత్తర్వుల ప్రకారం వెంకటయ్యను తిరిగి విధులలో తీసుకోవడానికి తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, డైరెక్టర్లు రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ చంద్ర గౌతమ్, హన్మంత్ రెడ్డి, అనసూయ బాయి, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తదితర డైరెక్టర్లు పాల్గొన్నారు.

# రాయలకు నామ ఘన నివాళి



**ఖమ్మం, మే 27 (నిఘా న్యూస్):** డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశ దిన కర్మ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత,ఖమ్మం పార్ల మెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి ప్రజలకు చేసిన ఎనలేని సేవలను స్మరించుకున్నారు.తెలుగుదేశం పార్టీలో పని చేసినప్పటి నుంచి రాయలతో తనకున్న అనుబంధాన్ని నామ ఈ సందర్భంగా గుర్తు చేసు కున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో టీడీపీలో చేరి.వివిధ పదవుల ద్వారా రాయల శేషగిరిరావు ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. చనిపోయేంత వరకు రైతు పక్షపాతిగా ఉంటూ రైతాంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని,రైతుల కోసం ఎంతో శ్రమించారని చెప్పారు.టీడీపీలో ఉన్న ప్పుడు తల్లాడ మండలం గంగదేవిపాడు సొసైటీ అధ్యక్షునిగా రైతుల కోసం పాటుపడ్డారని చెప్పారు. డీసీసీబీ డైరెక్టర్ గా పని చేశారన్నారు. తర్వాత 2019 నుంచి 2023 వరకు డీసీఎంఎస్ చైర్మన్ గా పని చేసి, ప్రజలకు ఎనలేని సేవలు అందించిన నేత రాయల అని నామ కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఆద్యాంతం శ్రమించిన నాయకుడని పేర్కొన్నారు. శోకతప్తులైన వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నట్లు నామ నాగేశ్వ రరావు పేర్కొన్నారు. శేషగిరిరావు చనిపోయిన రోజు కూడా అంత్యక్రియల్లో స్వయంగా పాడె మోసి, కడసారి కన్నీటి వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే.

# చిన్నపిల్లల అపహరణ నివారణ దినోత్సవం




**తిరుపతి, మే 27 (నిఘా న్యూస్):** పవర్ ఆఫ్ మిషన్ మైండెడ్ ఫౌండేషన్, తిరుపతి మండల లీగల్ సర్వీస్ అథారిటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ చైల్డ్ మిస్సింగ్ అండ్ అపహరణ నివారణ దినోత్సవం సందర్భంగా తిరుపతి కొర మేనుగుంట బొజ్జతారకం కాలనీలో కాలనీ బాలలు ప్రజలతో కలిసి అవగాహన సమావేశం నిర్వహించడం జరిగిందని తిరుపతి జిల్లా పి ఎమ్ ఎమ్ ఫౌండేషన్ ప్రోగ్రాం అవేర్నెస్ ఇంచార్జ్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిఎంఎం ఫౌండేషన్ జిల్లా ఇన్ చార్జీ ప్రసన్న మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపల బాలలు ఎక్కువగా వివిధ రూపాలలో వివిధ ప్రాంతాలలో అపరిచిత వ్యక్తుల ద్వారా అపహరణకు గురై ఆ తర్వాత పూర్తిగా కనపడకుండా పోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి కుటుంబాల లోని తల్లిదండ్రులు పిల్లల పట్ల నిరంతరం జాగ్రత్తగా వ్యవహరించాలి అని ఆమె సూచించారు. మరో అతిథి పి ఎం ఎం ఫౌండేషన్ కౌన్సిలర్ ఎన్ దొరస్వామి మాట్లాడుతూ బాలలో కనపడకుండా వెళ్ళిన వెంటనే తల్లిదండ్రుల చుట్టుపక్కల వారు ఉచిత చైల్డ్ లైన్ నెంబర్ 1098 సమాచారం ఇచ్చి ఆ తర్వాత తమ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి తద్వారా తమ పరిధిలో ఉన్న బాలల సంక్షేమ కమిటీ కూడా సమాచారాన్ని చేరవేసినట్టయితే చాలా తొందరగా అదృశ్యమైన బాలలను రక్షించుకోవచ్చు అని అలాగే ముఖ్యంగా కిషోర్ బాలికల వయసు ఉన్న వారిని పాఠశాలకు వెళ్లేటప్పుడు కళాశాలకు వెళ్లేటప్పుడు గానీ ప్రత్యేక జాగ్రత్తలు బాలికలు తీసుకునే విధంగా వారికి స్వీయ రక్షణ మెలుకువలు సార్ కూడా నేర్పించాలని ఆయన సూచించినారు. అలాగే నిరాదరణ గురిని పిల్లలను బాలల సంరక్షణ కేంద్రాలు శిశు సంరక్షణ కేంద్రాల్లో చేర్పించినట్లయితే ఎటువంటి అపహరణలకు అదృశ్యాలకు గురికాకుండా సంరక్షింపబడతారని ఆయన సలహా ఇచ్చారు. ఈ ఫౌండేషన్ ద్వారా బాలలకు, మహిళలకు ఉచిత న్యాయ సేవలు ప్యానల్ లీగల్ అడ్వకేట్ పవిత్ర అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి అమర్నాథ్ మండల లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు మరియు పార లీగల్ వాలంటీర్, ప్యానల్ అడ్వకేట్ పవిత్ర, బొజ్జతారకం కాలనీ అభివృద్ధి సంఘం సభ్యులు,మహిళలు,కాలనీ ప్రజలు బాలలు పాల్గొన్నారు.

# నెంబర్ వన్ ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి



**తిరుపతి, మే 27 (నిఘా న్యూస్):** చంద్రగిరి ఎమ్మెల్యేగా దశాబ్ద కాలం పాటు కొనసాగి ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఎమ్మెల్యేగా పేరుగాంచిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న టిడిపి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని చేస్తున్న తప్పుడు రాజకీయాలను ఇకపై మానుకోవాలని వైసిపి చంద్రగిరి నాయకుడు మల్లం చంద్ర మౌలిశ్వర్ రెడ్డి తెలియజేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా ముందు ఆయన మాట్లాడుతూ చిత్తూరు వాసి పులివర్తి నాని అక్కడ టిడిపి ఎమ్మెల్యే సీటు కోసం ప్రయత్నించి అక్కడ రాకపోవడంతో చంద్రగిరి ఎమ్మెల్యే సీటును దక్కించుకున్నారని గతాన్ని తెలియజేశారు. నేడు గెలిపే ధ్యేయంగా ప్రజాధరణ లేని నాని ఇలా కులాల మధ్య.ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఎలాగైనా చంద్రగిరిలో గెలవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కరోనా కష్టకాలంలో తిరుపతి.చంద్రగిరి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆనందయ్య కరోనా మందు ఆనందయచేతే స్వయంగా తయారుచేయించి దానిపై టీటీడీ ఆయుర్వేద వైద్య సిబ్బందికి తర్ఫీది ఇచ్చి వేల ప్రాణాలను కాపాడిన ఘనత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దే నన్నారు.అప్పుడు ఈ పులివర్తి నాని లాంటి వాళ్ళు ఏమయ్యారని ప్రశ్నించారు.అప్పుడు. ఇప్పుడు. ఎప్పుడు. నియోజకవర్గంలోని ప్రజల బాగోగులు చూసే వ్యక్తి మా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నని కొనియాడారు.

# అడ్డగూడూరులో 75.40 శాతం పోలింగ్



### పటిష్ట భద్రత ఏర్పాటు చేసిన ఎస్ఐ డి.నాగరాజు

**అడ్డగూడూరు, మే 27 (నిఘా న్యూస్):** అడ్డగూడూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓటు వేయడానికిఉదయం నుంచి సాయంత్రం వరకు ఓటర్లు బారులు తీరారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు కొనసాగింది, సాయంత్రం నాలుగు గంటల లోపు క్యూ లైన్ లో ఉన్నవారికి ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. అడ్డగూడూరు మండలంలో 75.40 శాతం పోలింగ్ నమోదు అయిందని అధికారులు తెలిపారు, ఉప ఎన్నిక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాఅడ్డగూడూరు ఎస్సైడినాగరాజు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఫలితాలు జూన్ 5వ తేదీన వెల్లడి కానుంది.

# మాతృ శిశు మరణాలపై సమీక్ష



### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.శ్రీహరి

**తిరుపతి, మే 27 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో జరిగిన మాతృ మరణాల శిశు మరణాల మీద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యు శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. మాతృ మరణాలు ఎందుకు జరుగుతున్నాయి. రెఫరల్ లో ఏమన్న పొరపాట్లు ఉన్నాయా, మనం మాతృ, శిశు మరణాలను నియంత్రించడానికి ఏవిధమైన చర్యలు తీసుకోవాలోఅని జిల్లా లోని ప్రభుత్వ ఆసుపత్రుల సూపరెన్ టెండెంట్ ల సలహాలను తీసుకుని పొరపాట్లు ఎక్కడ జరుగుతున్నాయో క్షుణ్ణంగా పరిశీలన చేసి ఇటువంటివి భవిష్యత్తులో జరగకుండా కమిటీ సభ్యులు సలహాలు తీసుకుని వాటి మీద భవిష్యత్తులో తగు నిర్ణయాలు తీసుకొని మాతృ మరణాలు శిశు మరణాలు నియంత్రించాలని ఎక్స్పర్ట్ కమిటీ సభ్యులందరూ ఒక నిర్ణయానికి వచ్చారు. ఈనెల 30వ తేదీన విజయవాడలో జరుగు సమావేశమునకు జిల్లాలో జరిగిన మాతృ మరణాల,శిశు మరణాలపై చర్చించిన వివరాలను సమర్పించడం జరుగుతుంది. దీని మీద డైరెక్టర్ ఇచ్చే ఆదేశాలను జిల్లాలో అమలు పరచడం జరుగుతుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిపిఎంవో,డెమో మరియు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల సూపరిండెంట్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఎలిమినేటి సురేష్, మండల ఓబీసీఎల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ మాజీ ఎంపీపీ చిట్టిడి జనార్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండారి నరసింహారెడ్డి మండల నాయకులు తుమ్మల శీను బండి రవి ఆవుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

*-వలిగొండ, మే 27 (నిఘా న్యూస్):*

## అందుబాటులో జీలుగు విత్తనాలు



**లోకేశ్వరం, మే 27 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం అందించే సబ్సిడీ జీలుగు విత్తనాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అందుబాటులో ఉన్నాయని సోమవారం ఏఈవో మౌనిక తెలిపారు. 2. 5 ఎకరాలకు ఒక జీలుగ సంచి ఇవ్వనున్నారని, జీలుగు 30 కేజీ బ్యాగ్ ధర రూ.1,116లు ఉంటుందన్నారు. కావలసిన రైతులు తమ పట్టాదారుపాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, ఫోన్ నంబర్తో సహా కార్యాలయంలో ఇవ్వాలన్నారు.

## పోలింగ్ తీరును పరిశీలించిన తీర్మాన్ మల్లన్న



**వరంగల్, మే 27 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో సోమవారం రోజున జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎలక్షన్ సందర్భంగా 41 వ డివిజన్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఏర్పాటు చేసిన ఎన్నికల బూత్ కేంద్రాని ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న సందర్శించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్దన్ పద్మ మంతిని సునీత కర్ర కుమార్ విలాసాగరం శ్రీనివాస్ చిన్న కెడల చంద్రశేఖర్ బోలు గొడ్డు అనిల్ పోశాల మల్లికార్జున్, బత్తిని వీరభద్రయ్య మురళి పూసల కిరణ్ ప్రవీణ్ అంబటి రమ హేమలత లావణ్య అనిల్ డివిజన్ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు మునుకుంట్ల విజయ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ లో ప్రశాంతంగా ఉప ఎన్నిక



**వరంగల్, మే 27 (నిఘా న్యూస్):** వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా ఉదయం నుండి పోలింగ్ బూత్ సెంటర్లు కృష్ణ కాలనీ, రంగశాయిపేట, గవర్నమెంట్ కళాశాల కరీమాబాద్ శివనగర్ లో పర్యటించి పోలింగ్ ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కందిమల్ల మహేష్ అల్లం నాగరాజు సిద్ధం నరేష్ కార్పొరేటర్ జలగం రంజిత్ కర్నె రవీందర్ వాసు డివిజన్ అధ్యక్షులు తాళ్లపెల్లి అర్జున్ గౌడ్ బక్కి రంజిత్ అరె కార్తీక్ శేర్ల అనిల్ శ్రీరామోజుమోహనాచారి రాజు యాదవ్ కంచ వంశీ దూడ పరమేష్ తనగల రామదాసు వివిధ డివిజన్ అధ్యక్షులు బూత్ అధ్యక్షులు ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో ఓటేసిన కూనంనేని



**కొత్తగూడెం, మే 27 (నిఘా న్యూస్):** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి సోమవారం జరిగిన ఉప ఎన్నికలో కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశి వరావు తనఓటు హక్కును వినియోగించుకు న్నారు, నియోజకవర్గ పరిధిలోని చుంచుపల్లి మండలం బాబు క్యాంపు 271 బూతులో కూనంనేని ఓటు వేశారు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పట్టణంలోని సింగరేణి మహిళా కళాశాల 277 బూతులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.అనంతరంఅయన మీడియాతో మాట్లాడుతూ తాజా మాజీ ప్రభుత్వ అభ్యర్థి డబ్బు పంపిణీతో గ్రాడ్యుయేట్లను ప్రలోభాలకు గురిచేసి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆరేళ్ళ పదవిని కట్టబెడితే రాజీనామా చేసి ఉప ఎన్నికకు కారణమైన బిఆర్ఎస్ పార్టీ మల్లి అభ్యర్థిని ఎందుకు బరిలో నిలిపిందో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని ఆదరించే పరిస్థితిలో లేరని, రెండు కోట్ల ఉద్యోగాల హామీతో గద్దెనెక్కి కోటి ఉద్యోగాలు రద్దు చేసిన ఆ పార్టీని ప్రజలు నమ్మరన్నారు. ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తూ, అవినీతి పాలనను ఎండగడుతున్న మిత్రపక్షాల అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని, మల్లన్న వైపే పట్టభద్రులు అనుకూలంగా ఉన్నారని స్పష్టం చేశారు. అయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి తదితరులు వున్నారు.

# ఎర్రచందనం కింగ్ పిన్ చెవిరెడ్డి

- చెవిరెడ్డికి త్వరలోనే తగిన బుద్ధి చెప్తాం
- నాపై హత్యాయత్నం చేశారు
- ఓడిపోతే వ్యాపారం చేసుకోమని కొడుకుకు చెప్పడం ఓటమిని అంగీకరించడమే
- రానున్నది టిడిపి ప్రభుత్వమే
- అవినీతిపరుల ఆట కట్టిస్తాం
- చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని




**తిరుపతి రూరల్, మే 27(నిఘా న్యూస్):** వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మరొక అపరిచితుడని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. స్థానిక తిరుచానూరు రఘునాథ రిసార్ట్స్ లో సోమవారం పులివర్తి నాని తన నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజక వర్గ వైసీపీ నేతలు కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా చేస్తున్నారని బాధపడ్డారు. దీనిలో భాగంగానే శ్రీ పద్మావతి మహిళా యూని వర్సిటీ స్ట్రాంగ్ రూమ్ వద్ద నాపై హత్యాయత్నం ప్రయత్నానికి పూనుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల నామినేషన్ వేసిన రోజు నుంచి టిడిపి నేతలు కార్యకర్తలపై అనేక కేసులు పెట్టడం జరిగిందని ఇప్పటి వరకు నాపై 28 కేసులు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. 2014లో దొంగ ఓట్లు చేర్చడంపై తాను తమ సతీమణి ఎన్నో పర్యాయాలు పోరాటాలు చేశామని చివరికి రెండు పర్యాయాలు ఆత్మహత్య ప్రయత్నం కూడా చేసుకున్న సంఘటన జరిగిందన్నారు. చెవిరెడ్డి ఎమ్మెల్యేగా బాధ్యతలు తీసుకున్న తర్వాత తనను ఆర్థికంగా పూర్తిగా దెబ్బతీశాడని చివరికి అప్పులు చేసి పోటీలో నిలబడ్డానని తెలియజేశారు. నియోజకవర్గ ప్రజల కోసమే తాను నిరంతరం పోరాడుతున్నానని అంతేతప్ప తన కుమారుడికి గెలిస్తే ప్రజలకు సేవ చెయ్ లేకుంటే వ్యాపారాలు చేసుకో అని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. నేను గెలిచిన ఓడిన నియోజకవర్గం ప్రజల సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తున్నానని తెలిపారు. నాపై జరిగింది ముమ్మాటికీ హత్య ప్రయత్నం మేనని దాడి మాత్రం కాదన్నారు. ఇసుక, గంజాయి మాఫియా, ఎర్రచందనం కింగ్ పిన్ గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని, రానున్నది టిడిపి ప్రభుత్వమని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గ పరిధిలోని అవినీతి పరులు ఆట కట్టిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా ఇప్పటికే చెవిరెడ్డి కోట్లాది రూపాయలు తుడా నిధులను దారి మళ్లించి సొంత లాభం చూసుకున్నాడని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నేత బడి సుధా యాదవ్ పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసిలో... కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలి




## ఏఐటియుసి మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి డిమాండ్



**హైదరాబాద్, మే 27(నిఘా న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసిన ఏఐటియుసి మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి. ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, టీజాక్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర నాయకులు ఆదిల్ షరీఫ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీను, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర రెడ్డి,మున్సిపల్ రంగం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలో బస్తిలలో పిన్ పాయింట్లు దగ్గర చెత్త లారీలను ఇప్పటికే రామ్‌కి రాంకి సంస్థకు అప్ప జెప్పడం జరిగిందన్నారు. జిహెచ్ఎంసి అధికారులు ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో అధికారులు అతి ఉత్సాహంతో రాంకి సంస్థకు కోట్ల రూపాయల కాంట్రాక్టు అప్పజెప్పడం జరిగిందని మండిపడ్డారు.చెత్త సేకరించే లారీల మీద విధులు నిర్వహించే డ్రైవర్లని కార్మికులని ఇప్పటికే 814 మందిని పార్కులలో చెరువులలో విధులు నిర్వహించాలని కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.

మరో 168చెత్త సేకరణ చేసే లారీలు ఉన్నాయి. చెత్త సేకరణ చేసే వాహనాల మీద మరో 1200 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాంకీ సంస్థకు ఇచ్చినటువంటి కాంట్రాక్టు రద్దు చేయాలని యధావిధిగా జిహెచ్ఎంసి సంస్థ నుండే చెత్త సేకరణ చెయలన్నారు. జిహెచ్ఎంసి సంస్థలో అన్ని విభాగంలో పనిచేసే కార్మికులని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని పర్మినెంట్ చేసేంత వరకు కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సమస్యలను పరిష్కరించక పోతే ఎన్నికల కోడ్ తర్వాత కార్మికులతో జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాములు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## 11 ఎకరాలు... కారిజ్ ఖాతా స్థలం

# కబ్జాకు యత్నం





- ప్రహరీ గోడను కూల్చిన కొండాపూర్ గ్రామస్తులు
- స్థలాన్ని కాపాడాలని కలెక్టర్ కు ఫిర్యాదు

**మనోహరాబాద్, మే 26 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో 144 సర్వే నంబర్ కారిజ్ ఖాతా బంజరు భూములు నాడు గ్రామ నాయకులు గ్రామాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో లావుని పట్టాగా ఈ సర్వే నంబర్ ను పేదలందరికీ ఉపయోగ పడుతుందని భావించారు. ఈ భూమి ఆక్రమణకు గురౌతుందని గ్రామస్తులు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. మనోహరబాద్ మండలం ఇండస్ట్రీ ఏరియా కావడంతో భూములకు రెక్కలు వచ్చి కోట్లలో పలుకుతూ ఉండడంతో దీని దృష్టిలో పెట్టుకొని కొందరు స్థానిక నాయకులు స్థలం మాదని అదును చూసుకొని చుట్టూ ప్రహరీ గోడను అక్రమంగా నిర్మాణం చేయడం జరిగింది. సమస్యాత్మకంగా ఉన్న భూమి వద్ద సోమవారం గ్రామస్తులు 144 సర్వేనంబర్ 11 ఎకరాల 32 గుంటల స్థలంలో ఏర్పాటు చేసిన ప్రహరీ గోడను గ్రామస్తులు కొంతమేర కూల్చారు. మనోహరాబాద్ మండల ఎమ్మార్వో కు ఈ భూమిని పరిశీలన చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ స్థలం ఆనాడు గ్రామ పెద్దలు నరేంద్ర ప్రసాద్, విద్యాసాగర్, ప్రేమ్ సాగర్, ఆనంద్ సాగర్ పేరున ఉండేదని వీరు వలస పోయిన తర్వాత పన్ను కట్టేవాడు లేక కారిజ్ ఖాతగా ప్రభుత్వం రికార్డు చేసిందని దీనిని గ్రామం కోసం వాడుకోమని తెలిపారు దీనిని కొందరు ఫేక్ పట్టా తయారు చేసుకొని ఈ స్థలం మాదేనని ప్రహరీ గోడను ఏర్పాటు చేస్తున్నారు. ఎవరు వచ్చిన వారికి చేతులు తడుపుతూ పక్కదారి పట్టిస్తున్నారని ఇట్టి విషయంలో మెదక్ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశామన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి ప్రత్యేక చర్యలు తీసుకుని గ్రామంలోని సర్వే నంబర్ 144 ను కారీజ్ ఖాతను కాపాడాలని గ్రామస్తులందరు భారీ ఎత్తున ధర్నాకు దిగి ప్రహరి గోడను కూల్చివేశారు.

## టిల్ బర్డ్స్ పాఠశాల భవనం కూల్చివేత

అద్దె వివాదంతో భవన యజమాని నిర్ణయం






**నల్లకుంట, మే 27 (నిఘా న్యూస్):** న్యూ నల్లకుంటలో లిటిల్ బర్డ్స్ గ్రామర్‌హై స్కూల్ కొనసాగుతున్న భవనాన్ని యజమాన్యం అర్ధాంతరంగా కూల్చి వేస్తుండడంతో ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది. పాఠశాల యజమాన్యానికి, భవన యజమానికి మధ్య గత కొంతకాలంగా అద్దె విషయమై గొడవ జరుగుతుంది. వచ్చే జూన్ నెలలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా పాఠశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయి. అయితే భవన యజమాని ఎలాంటి హెచ్చరికలు లేకుండా సోమవారం మధ్యాహ్నం స్కూల్ భవనం గోడలను కూల్చి కిటికీలను తొలగించారు. దీంతో భవనంలో పాఠశాల కొనసాగే పరిస్థితి లేకుండా పోయింది. ఈ క్రమంలో లిటిల్ బర్డ్స్ గ్రామర్ స్కూల్లో చదువుతున్న 200మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది. దీంతో స్కూల్ యజమాన్యం నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రశాంతంగా పట్టభద్రుల ఉప ఎన్నిక

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, మే 27(నిఘా న్యూస్):** శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఎన్నికల్లో 67.63 శాతం పోలింగ్ జరగగా, ఇందులో 34847మంది పురుషులు, 21881మంది మహిళలు, ఇద్దరు ట్రాన్సజెండర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 118 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి, బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సుల ద్వారా ఓటింగ్ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిసి కెమెరాల ఏర్పాటుచేసి, నూతన కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటుచేసి, లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని పర్యవేక్షణ చేసినట్లు ఆయన అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత జిల్లా ఎన్నికల అధికారి, రోటరీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల, ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల తనిఖీ చేసి, పోలింగ్ అనంతరం ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సుల సీలింగ్, రిసిప్షన్ కేంద్రానికి తరలింపు ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుండి సీల్ చేయబడిన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల ఫారాలు పోలీస్ ఎస్కార్ట్ తో సెక్టార్ అధికారి పర్యవేక్షనతో ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసిప్షన్ కేంద్రానికి చేరుకున్నాయి. రిసిప్షన్ కేంద్రానికి చేరుకున్న పోలింగ్ సామాగ్రిని, రిసిప్షన్ కేంద్ర సిబ్బంది సరిచూసుకొని, పోలీస్ ఎస్కార్ట్ భద్రత నడుమ తెలంగాణ ఆర్టీసీ డిజిటి బస్సులలో నల్గొండ లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూంకు రవాణా చేయబడతాయని ఆయన అన్నారు. జూన్ 5న నల్గొండలో కౌంటింగ్ ప్రక్రియ చేపట్టబడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

## పాఠశాలలకు తోక పేర్లు తగిలించొద్దు

ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో గాని ప్రచారం చేయకూడదు

మండల విద్యాధికారి వేణు కుమార్



**రామడుగు, మే 27 (నిఘా న్యూస్):** విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే వివిధ రకాల తోక పేర్లతో తల్లిదండ్రులు, విద్యార్థులను ప్రలోభపెట్టి అడ్మిషన్ లను చేసుకునే ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని ప్రైవేటు పాఠశాలలు తోక పేర్లు తగిలించుకొని హోర్డింగులు ఫ్లెక్సీలు బ్రోచర్లు వంటి ప్రచారసమాగ్రి ఉపయోగించి ఆన్ లైన్ లో గాని, ఆఫ్ లైన్ ద్వారా గాని ప్రచారం నిర్వహించకూడదని తెలిపారు. అలాగే ప్రభుత్వ అనుమతులు లేకుండా నూతనంగా పాఠశాలలను ప్రారంభించకూడదని తెలిపారు. ప్రభుత్వ అనుమతి ఉత్తర్వులు లేకుండా ప్రైవేటు పాఠశాలలు ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఎవరైనా ఎక్కడైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను ప్రారంభించినా, ప్రచారం నిర్వహించిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పగలు నేతలు.. రాత్రి మట్టి దొంగలు

పట్టించుకోని అధికార యంత్రాంగం



**తూప్రాన్, మే 26 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్, మనోహరాబాద్ మండల పరిధిలలో యదేచ్ఛగా అక్రమ మట్టి రవాణాను రాత్రనక పగలనక విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం అక్రమ మట్టి రవాణాపై ఎన్ని నిబంధనలను పెట్టిన వాటిని తుంగలో తొక్కి టిప్పర్ల ద్వారా యదేచ్ఛగా విచ్చలవిడిగా అక్రమ మట్టి కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. కొందరు రాజకీయ పార్టీల తరఫున ప్రజల పక్షాన ప్రతినిధులుగా ఉంటూ పొద్దంతా నాయకులుగా చలామనవుతూ రాత్రుల్లో పడగ విప్పిన పాము బుసలు కొట్టిన తీరుగా మట్టి దందాలను చేస్తున్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న చిన్న పరిశ్రమలకు దాబాలకు కావలసినంత మట్టిని అమ్ముకుంటున్నారు. ఇంత జరిగిన మైనింగ్ అధికారులే కానీ, రెవెన్యూ అధికారులెగానీ పట్టించుకోకపోవడం శోచనీయం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి చొరబడి పార్టీ అధికారాన్ని వినియోగించుకుంటూ అక్రమ మట్టి వ్యాపారాలను కొన సాగిస్తున్నారు. మరి ఇంత జరిగిన జిల్లా ఉన్నత అధికార యంత్రాంగం ఏం చేస్తున్నట్టు. రాత్రుల్లో టిప్పర్ల ద్వారా తూప్రాన్ మున్సిపల్, మనోహరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాలలో తవ్వకాలను జరిపి లక్షల్లో రూపాయలను దండు కుంటున్నారు.



# ఆత్మీయతను పెంచుతున్న బీరప్ప జాతర

## బిసి సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య



**సంగారెడ్డిం, మే 27(నిఘా న్యూస్):** కురు సోదరులు చదువుల్లో రాణించాలని చదువే వారి అభివృద్ధి నాంది అవుతుందని బిసి సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యుడు అర్ కృష్ణయ్య అన్నారు. సోమవారం సదాశివపేట మండల పరిధిలోని కంభాలపల్లిలో బీరప్ప స్వామీ జాతర కళ్యాణ మహోత్సవం పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశం మాట్లాడారు. బిసి కులాలకు రాజ్యాధికారం కల్పించినప్పుడే బిసిలు భివృద్ధిని సాధిస్తారని తెలిపారు. కురుమపిల్లలు చదువులకు పంపించాలని వారి చదువులే అభివృద్ధి సూచిక పేర్కొన్నారు.నేటికీ చదువులు మాన్పించి గొర్లు కాయడానికి పంపు తున్నారని అన్నారు. అప్పుడు చదువు కొనేందుకు హాస్టల్ గురుకులాలు లేవని 5తరగతి నుంచి డిగ్రీ వరకూ ఉచిత హాస్టల్ చదువులు వచ్చాయని తెలిపారు.బిసి బిడ్డల చదువుల కోసం అనేక పోరాటాలు చేసి హాస్టల్ గురుకుల పాఠశాల ఏర్పాటు చేయించామని తెలిపారు.

అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్లు కోసం పోరాటం చేస్తే నేడు అమలు కావడంతో సర్పంచ్ కాగలిగాడని తెలిపారు.రాష్ట్రంలో ఏ హాస్టల్ బీసీ బిడ్డలుకు సిటు రాలేకుంటే తనకు పోన్ చేయండి నేను సీటు ఇప్పిస్తానని అన్నారు. ఏ అధికారి అయినా అర్ కృష్ణయ్య అంటే భయం ఉంటుందని తెలిపారు. కులస్తులు భూములు అమ్ముకొవొద్దని అన్నారు. కుల బంధవుల అందరు కలసి సోదర భావంతో చేసే జాతర బీరప్ప స్వామీ జాతర అన్నారు.ప్రతి కుటుంబం నుంచి కలక్టర్ డాక్టర్లు ఇంజనీర్లు అయ్యేలా తల్లి తండ్రులు పోత్సహించాలని పేర్కొన్నారు.రెడ్లు బ్రాహ్మణులు చదువుల ద్వారానే అభివృద్ధి లోకి వచ్చారని తెలిపారు. విద్యా తోనే వికాసం ఉందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింతా సాయి, బీరప్ప స్వామీ దేవాలయం అభివృద్ధికి 50వేల విరాళం అందాజేశారు. డాక్టర్ శ్రీహరి ఐదు వేల విరాళం అందించారు. అనంతరం కంబాల పల్లి కురుమ సంఘం అధ్యక్షులు, అతిదులకు శాలువాతో ఘనంగా సన్మనించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ వైస్ చైర్మన్ చింతా గోపాల్ సంగారెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ ప్రభు గౌడ్, సదాశివపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్ల గౌడ్ మల్లేష్ యాదవ్ రామకృష్ణ బి అర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు గ్రామ సర్పంచ్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేతపై కాంగ్రెస్ గూండాల దాడి

## బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు



**మధిర, మే 27(నిఘా న్యూస్):** ఖమ్మం,వరంగల్, నల్గొండ పట్టబద్దర్ల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం జరిగింది. ఈ ఎన్నికల నేపథ్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు దేవకీ వాసుదేవరావు ఎన్నికల సరళిని తెలుసుకొనేటందుకు ముదిగొండ పోలింగ్ బూత్ సమీపంలోకి వెళ్లగా అక్కడ ఉన్న కొంతమంది కాంగ్రెస్ గుండాలు,వాసుదేవరావు కారుపై దాడి చేసి ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన వారిపై ఎన్నికల అధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసుదేవరావు కారుపై దాడి చేసి వాసుదేవరావుని బూతులు తిట్టిన వారిని ఎన్నికల అధికారి గుర్తించి వారిపై కేసు నమోదు కేసు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దళితమోర్చ రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, బిజెపి నాయకులు రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ మండల అధ్యక్షులు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, బడిశా అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com